PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 352 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 15 డిసెంబర్ 2025

నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..




కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం




# ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి

ఒక ఉగ్రవాదితో సహా

**12 మంది మృతి**

**29 మందికి గాయాలు**

కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ









# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస
ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ



ఢిల్లీ ,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) : భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో...

# అనకాపల్లిలో బార్క్ భారీ క్యాంపస్

## అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

అనకాపల్లి జిల్లాలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ భారీ క్యాంపస్
దాదాపు 3,000 ఎకరాల్లో పరిశోధన-అభివృద్ధి కేంద్రం
ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపునకు సూత్రప్రాయ ఆమోదం
అధునాతన రియాక్టర్ టెక్నాలజీలను బలోపేతం చేయడమే లక్ష్యం

భారత అణుశక్తి రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో అణు శాస్త్ర పరిశోధనలు, ఆధునిక రియాక్టర్ టెక్నాలజీలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అనకాపల్లి జిల్లాలో సుమారు 3,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

మిగతా2లో...



# స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీకి నేడే ఆఖరి గడువు..

తర్వాత డబ్బులు చెల్లించాల్సిందే!
గడువు దాటితే కార్డుకు రూ.200 చెల్లించాల్సిందేనన్న అధికారులు
గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా కార్డుల జారీ







## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆరా
గాయపడిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యమందించండి
జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్ లో మంత్రి ఆదేశం
బాధ్యులపై చర్యలు తీసుకోండి : మంత్రి సవిత

# మళ్ళీ హస్తానికే..!

రెండోవిడత పంచాయతీ పోరులో 2,241 మంది కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు

బీఆర్ఎస్ 1,186, బీజేపీ 268, ఇతరులు 624
పోటెత్తిన ఓటు..85.86 పోలింగ్
అత్యధికంగా భువనగిరిలో 91.72 శాతం
అత్యల్పంగా నిజామాబాద్‌లో 71.79

హైదరాబాద్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) : రెండోవిడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొదటి విడతలో అత్యధిక స్థానాలు గెలుచుకుని జోష్ మీదున్న ఆపార్టీ.. రెండో విడతలోనూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. మిగతా 2లో...



# ఓట్ల దొంగ.. గద్దె దిగు

ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం



ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కైందని రాహుల్ ఆరోపణ
"ఓట్ల దొంగ.. గద్దె దిగు" నినాదంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం
సత్యంతోనే మోదీ ప్రభుత్వాన్ని తొలగిస్తామన్న రాహుల్ గాంధీ
రాబోయే రాష్ట్రాల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

ఢిల్లీ,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) : ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు.

మిగతా 2లో...

# సీనియర్ అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్

## మూడోరోజు సిట్ ముందు ప్రభాకర్‌రావు వాంగ్మూలం

హైదరాబాద్, 14 (పిసిడబ్ల్యూ న్యూస్) : తన సీనియర్ల ఆదేశం మేరకే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం నడిచిందని ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు సిట్ అధికారుల ముందు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసింది. ఆదివారం మూడోరోజు సిట్ అధికారులు ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావును తమ కస్టడీలోనే ఉంచుకొని సిట్ అధికారులు

మిగతా 2లో...



# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం



ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ
హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

హైదరాబాద్,14 (పిసిడబ్ల్యూ న్యూస్) : తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.

మిగతా 2లో...

# ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి

### యూదుల హనుక్కా పండుగ వేడుకలే లక్ష్యంగా కాల్పులు

### ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ

### ఇది ఉగ్రవాద చర్యేనని ప్రకటించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం




**సిడ్నీ,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన 'హనుక్కా' తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరపున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మళ్ళీ హస్తానికే..!

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం జరిగిన పోలింగ్‌లో 3,911 సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, 29,917 వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 2,241 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 1,186 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 268 చోట్ల, ఇతరులు 624 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గణనీయ సంఖ్యలో గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఆధిక్యాన్ని కనబర్చింది.

మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఆ పార్టీ మద్దతు దారులు గట్టి పోటీ ఇచ్చారు. నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదారులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. జగిత్యాల, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ఆ పార్టీ అభ్యర్థులు రెండంకెల మార్కును దాటారు. మొదటి రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థు లు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 80 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాలను ఇండిపెండెంట్లు 15 శాతం, బీజేపీ 5 శాతంగా నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ 50 శాతం వరకు స్థానాలు దక్కించుకోగా, బీఆర్ఎస్ 25 శాతం, ఇతరులు 25 శాతం స్థానాల్లో పాగా వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, మరో మూడేండ్లు గడువున్న నేపథ్యంలో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. చివరి విడతలోనూ మొదటి, రెండో విడత ఫలితాలే పునరావృతం అవుతాయని భావిస్తున్నారు.

**రెండో విడతలో పెరిగిన పోలింగ్**

రెండోదశ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. మొదటి విడతలో 84.28 శాతం నమోదు కాగా, ఈ సారీ 1.58 శాతం పెరిగి 85.86 శాతంగా నమోదైంది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల సంఘం రెండో దశ పోలింగ్ వివరాలను వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 193 మండలాల్లోని 3,911 పంచాయతీలు, 71,071 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో 91.21, సూర్యపేటలో 89.56, మెదక్‌లో 88.80 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అత్యల్పంగా నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం, ఆ తర్వాత జగిత్యాలలో 76.34, భద్రాది కొత్తగూడెంలో 82.65, నిర్మల్‌లో 82.67 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు కొంత మందకొడిగా సాగింది. మొదటి రెండు గంటల్లో 22.54 పోలింగ్ నమోదు కాగా, అ తర్వాత 9 నుంచి 11 గంటల వరకు 56.71 శాతం ఓటింగ్ నమోదైంది. 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చివరి వరకు మొత్తం 85.86 శాతానికి చేరుకుంది. ఏకగ్రీవం, నామినేషన్ దాఖలు కాని గ్రామాలను మినహాయిస్తే మొత్తం 54,40,339 మంది ఓటర్లకు గాను 46,70,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 22,77,902 మంది పురుషులు (85.71 శాతం), 23,93,010 మంది మహిళలు (86 శాతం), 60 మంది ఇతరులు (41.96 శాతం) ఓటింగ్‌లో పాల్గొన్నారని ఎన్నికల సంఘం తెలిపింది.

# సీనియర్ అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్

(మొదటి పేజి తరువాయి)

ప్రశ్నిస్తున్న విషయం విదితమే. ఏడు రోజుల పాటు కస్టడీకి సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న సిట్ అధికారులు.. ఎస్ఐబీ మాజీ చీఫ్ నుంచి నిజాలను రాబట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాము ప్రశ్నించిన నలుగురు పోలీసు అధికారుల నుంచి రాబట్టిన సమాచారంతో పాటు తమ ఫోన్లు ట్యాపింగ్ చేశారని తెలిపిన అనేక మంది బాధితుల నుంచి సేకరించిన సమాచారాన్ని కూడా సిట్ అధికారులు క్రోడీకరించుకొని ప్రశ్నలను రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్‌ట్యాపింగ్ చేసే సమయంలో తాము ఎవరెవరి ఫోన్లను తప్పనిసరిగా ట్యాపింగ్ చేయాల్సి ఉందో సీనియర్ అధికారులతో కూడిన స్క్రీనింగ్ కమిటీకి పంపించాల్సి ఉంటుంది.

వారిచ్చిన గ్రీన్ సిగల్ మేరకే ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎస్ఐబీ అధికారులు ముందుకు నడిపించడం జరుగుతుంది. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నడిచిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమంతా రాజకీయ ప్రేరేపణతోనే జరిగిందనీ, అప్పటి ప్రభుత్వంలో ఉన్న కీలక నేతల ఆదేశాల మేరకే ప్రభాకర్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌లను సాగించారని సిట్ ఇప్పటి వరకు సేకరించిన సమాచారాన్ని బట్టి అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో మూడో రోజు ప్రశ్నలలో ఈ ఫోన్‌ట్యాపింగ్‌ను సాగించడానికి వెనుక ఎవరి హస్తమున్నదనేది తేల్చడానికి సిట్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఉన్న తన సీనియర్ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌లు చేశామనీ, అది కూడా చట్ట వ్యతిరేకుల పైనే ఎక్కువగా దృష్టిని సారించామని ప్రభాకర్‌రావు సమాధానాలిచ్చినట్టు సమాచారం. ఈ సందర్భంగా కొందరు రాజకీయ ప్రముఖుల ఫోన్లను ఎందుకు ట్యాపింగ్ చేశారనే విషయంలో మాజీ ఐజీ నుంచి నేరుగా సమాధానాలు రాలేదని తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు కూడా ఆయన ఇచ్చినట్టు సమాచారం. కాగా సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం ప్రభాకర్‌రావుకు ఆయన నివాసం నుంచే భోజనంతో పాటు ఆయనకు అవసరమైన ట్యాబ్లెట్లు తెప్పించి ఆయనకు ఇస్తున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుకు నేడే ఆఖరి గడువు..




**అమరావతి డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏపీలోని రేషన్‌కార్డుదారులకు అధికారులు కీలక సూచన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్న క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ఉచితంగా పొందేందుకు నేడే చివరి అవకాశమని స్పష్టం చేశారు. ఈ గడువులోగా కార్డులు తీసుకోకపోతే, ఆ తర్వాత రుసుము చెల్లించి పొందాల్సి ఉంటుందని తెలిపారు. గడువుకు ఇంకొక్క రోజే మిగిలి ఉండటంతో ఇంకా కార్డులు తీసుకోని లబ్ధిదారులు వెంటనే తమ సచివాలయాలను సంప్రదించాలని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గడువు ముగిసిన తర్వాత కార్డు పొందాలంటే రూ.200 చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 6,14,000 రేషన్ కార్డులు ఉండగా, ఇప్పటికే 95.5 శాతం అంటే 5,87,000 కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలోనే తొలివిడత పంపిణీలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇంకా 27,000 కార్డులు పంపిణీ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల సిబ్బంది ఇంటింటికీ తిరిగినా వంద శాతం పంపిణీ పూర్తి కాలేకపోతోందని చెబుతున్నారు. గడువులోగా తీసుకోని కార్డులను కమిషనరేట్‌కు తిప్పి పంపుతామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని, డిసెంబర్ నుంచి సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులకు ఇంకా స్మార్ట్ కార్డులు అందలేదు. ఉచిత పంపిణీ గడువు రేపటితో ముగియనుండటంతో తమ పరిస్థితి ఏంటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం : కవిత

(మొదటి పేజి తరువాయి)

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియమితులయ్యారు. ఈ నియామకంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నితిన్ నబిన్‌ను కష్టపడి పనిచేసే కార్యకర్తగా, యువ నాయకుడిగా మోదీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "నితిన్ నబిన్ జీ కష్టపడి పనిచేసే కార్యకర్తగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయనకు సంస్థాగతంగా అపారమైన అనుభవం ఉంది. బీహార్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన రికార్డు ఆకట్టుకుంటుంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేశారు" అని కొనియాడారు. "నితిన్ నబిన్ వినయపూర్వక స్వభావం, క్షేత్రస్థాయిలో పనిచేసే శైలి అందరికీ తెలిసిందే. రానున్న కాలంలో ఆయన శక్తి, అంకితభావం మన పార్టీని మరింత బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు నా శుభాకాంక్షలు" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ (అమరావతి), డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీ సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహా తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు

# అనకాపల్లిలో బార్క్ భారీ క్యాంపస్

(మొదటి పేజి తరువాయి)

ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 1,200 హెక్టార్లకు పైగా రెవెన్యూ భూమిని సేకరించారు. దీనికి అదనంగా అవసరమైన 148.15 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు బార్క్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ ఇటీవల సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు ప్రణాళికలో ఈ అటవీ భూమి అత్యంత కీలకం కావడంతో, ఈ అనుమతితో పనులకు తొలి అడ్డంకి తొలగిపోయింది. దేశీయంగా అణు ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అణు పరిశోధనలు, రియాక్టర్ల అభివృద్ధి, నూతన ఇంధన సాంకేతికతలలో బార్క్ విస్తరిస్తున్న పాత్రకు ఈ కొత్త క్యాంపస్ ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (%ాపీ=౦%) డిజైన్, అభివృద్ధి పనులను బార్క్ ప్రారంభించిందని కేంద్రం ఈ మధ్యే పార్లమెంటుకు తెలియజేసింది. మరోవైపు, రష్యాకు చెందిన రోసటామ్‌తో కలిసి చిన్న, పెద్ద అణు విద్యుత్ ప్రాజెక్టులపై సహకారం కోసం భారత అణుశక్తి విభాగం చర్చలు జరుపుతోంది.

# ఓట్ల దొంగ..గద్దె దిగు

(మొదటి పేజి తరువాయి)

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి నరేంద్ర మోదీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు.

"అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం" అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు.

బీహార్‌లో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'తో ప్రారంభమైన 'ఓట్ల చోరీ' ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

# నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..

### భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు



**అమరావతి ,14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ఏటా ప్రకటించే 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "భర్తగా గర్విస్తున్నాను. మాటల కన్నా పనితోనే సమాధానం చెప్పడం, నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం బ్రాహ్మణి నాయకత్వ పటిమకు నిదర్శనం" అని ఆయన ప్రశంసించారు. కుటుంబ, వ్యాపార బాధ్యతలను సమర్థంగా సమన్వయం చేస్తూ నారా బ్రహ్మణి ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసింది.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం







## సర్పంచులను గెలిపించే బాధ్యత మీదే
## ఓటర్లను ఆకర్షించిన కత్తెర గుర్తు
## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**కల్లూరు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, మీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా మండలంలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని పిలుపునిచ్చారు. కల్లూరు మండలములో ముచ్చవరం, ఓబుల్ రావు బంజర్, యజ్ఞ నారాయణపురం, లింగాల ఎర్ర బోయినపల్లి గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డిసెంబర్ 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం అందించాలని ఆయా గ్రామ ప్రజలను కోరారు. మండల పరిధిలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విస్తృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బీరవల్లి దుద్దేలు నివాసగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజలతో మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును ఎమ్మెల్యే రాగమై కట్ చేశారు. లింగాల గ్రామం అభివృద్ధి చెందాలంటే దుద్దేలు ను గెలిపించాలని అన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే, గ్రామం అభివృద్ధి చెందాలంటే మన కోసం పోరాటం చేసే వ్యక్తిని మనం గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రాగమయి ని గ్రామ ప్రజలు శాలువతో ఘనంగా సన్మానించినారు. అదే విధంగా ముచ్చవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని సర్పంచ్ అభ్యర్థిగా శీలం కోటేశ్వరమ్మ పోటీ చేస్తున్నారని, వారికికేటాయించిన కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ గ్రామంలో 10 వార్డులు ఉండగా, బాలజీ నగర్ ఒక వార్డు ఏకగ్రీవం అయిందని 9 వార్డులకు పోటీ జరుగుతుందని వారిని గెలిపించాలని కోరారు. ఓబుల్ రావు బంజర ఎన్నికల ప్రచారంలో పాల్గొని గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ అనురాధ పోటీ చేస్తున్నారని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ గ్రామంలో కేవలం సర్పంచ్ ఎన్నిక మాత్రమే జరుగుతుందని వార్డు మెంబర్లు ఇనామస్ చేయడం జరిగిందని తెలిపారు. యజ్ఞ నారాయణపురం గ్రామంలో ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్, టిడిపి, సిపిఎం బలపర్చిన అభ్యర్థి నాగబత్తిని సుజాత కత్తెర గుర్తుతో పోటీ చేస్తున్నారని వారితోపాటు 8 మంది వార్డు సభ్యులు పోటీ చేస్తున్నారని అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎర్రబోయినపల్లి గ్రామంలో భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి గా పోట్రు అర్జున్ రావు పోటీ చేస్తున్నారని వారితో పాటు వార్డు సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కల్లూరు మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటనలో జోరుగా సాగిన ప్రచారంలో కత్తెర గుర్తు ఓటర్లను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, దేవరపల్లి మంగపతి, తాళ్ల వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు పోట్రు చక్రి, బత్తుల రాము, పాములపాటి వెంకటేశ్వరరావు, పాములపాటి మురళి, కిలారి శ్రీనివాసరావు, మాలోతు నరసింహ, ఎర్రమల సత్యనారాయణ రెడ్డి, భూక్య కృష్ణ, భూక్య మాన్ సింగ్, వైకుంఠ శ్రీనివాసరావు, శీలం జమలయ్య, వరదబోయిన పుల్లారావు, పొనుగుమాటి కమలాకర్ రావు, ముదిగొండ రాము, నోటి కృష్ణారెడ్డి, దామల రాజు, మేకల రవికుమార్, వేము దినాకర్, బైర్ల కాంతారావు, ఉబ్బున రాంబాబు, చందు నాయక్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా - శ్రీనివాస్ గార్ల గెలుపు తథ్యం: కత్తెరపల్లి దామోదర్





**ఆత్మకూరు,డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజ-శ్రీనివాస్ గారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఉద్యమ నేత గ్రామ ఎన్నికల ఇన్చార్జి కత్తెరపల్లి దామోదర్‌లి గ్రామ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ గారి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా ధర్మారెడ్డి గారు గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తడక నీరజ శ్రీనివాస్ గార్లను గెలిపిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వంగేటి వేణు, ఈసంపల్లి కరుణాకర్ మంద సంజయ్ గౌడ్, కాకాణి శ్రీధర్, గుర్రపు రవికుమార్ తుప్పరి రమేష్, ఆర్షం మధుకర్, కావాటి రాజు శేఖర్ ,ప్రవీణ్, రామస్వామి, ఉప్పలయ్య, యువజన నాయకులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

# ఐక్యమత్యంతో పనిచేస్తే విజయం మనదే...

● మాజీ ఎమ్మెల్యే సండ్ర ముమ్మర ప్రచారం



**కల్లూరు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఐక్యమత్యంతో పనిచేస్తే విజయం మనదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలో పెద్ద కోరుకొండి, వెన్నవల్లి పలు గ్రామాలలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థులను, ఆయా గ్రామాల వార్డు సభ్యులను వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారములో పాల్గొని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. ఈనాడు మాకు ఓటేస్తేనే సంక్షేమ పథకాలు వస్తాయని అధికార పార్టీ బెదిరింపులకు పాల్పడుతుందని సండ్ర విమర్శించారు. అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ స్థాయిని మరచి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. గతంలో ఎప్పుడు ఏనాడు బెదిరింపు రాజకీయాలకు పాల్పడలేదని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆడబిడ్డలకు సారే ఇచ్చి కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందించామని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ఈనాడు తులం బంగారం ఇస్తారని వాగ్దానం చేసిన ప్రభుత్వం తులం బంగారం ఏమైందో చెప్పాలని ఆయన విమర్శించారు. పింఛన్లు పెంచిస్తామని చెప్పిన వాగ్దానం ఏమైపోయిందో అర్థం కావట్లేదని ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారన్నారు. ఈ విషయాలు గమనంలోకి తీసుకొని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మచ్చ హనుమంతరావు, నున్న నాగార్జున, మాజీ ఎంపీటీసీ కె. చిట్టిబాబు, జె. వెంకటేశ్వరావు, మచ్చ రామారావు, మాజీ ఉపసర్పంచ్ ఖమ్మంపాటి చెన్నయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పు సుబ్బారావు , మత్తి సత్యం, ఖమ్మంపాటి సుందర్రావు, మేడి సీతయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఇనుపనూరి మోహన్ రావు, వేల్పుల దేవదానం, బొల్లిపోగు వెంకటి పలువురు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధి

- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రూ. 90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం
- పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధులు మంజూరు
- మార్చి నాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం









**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం మమతా రోడ్డులోని 10, 11, 14, 19, 20, 21, 41 సహా పలు వార్డులను సందర్శించారు. 10వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి పరిశీలించి, ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు అన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్ట్రార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, మురుగు నీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ల ద్వారా ఎస్టిపిలకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వర్షపు నీటి వరద, మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు, మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షా కాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తి చేసి ముంపు లేకుండా చూడాలని అన్నారు. ఈ పథకంలో భాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ (ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు), మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోట లో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, ఇరిగేషన్ ఈఈ అనసీయ, మునిసిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి ఈఈ టి. ధరణికుమార్, పబ్లిక్ హెల్త్ డిఈ కె. నవీన్ కుమార్, ఏఈలు నవ్య జ్యోతి, దివ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

## కిష్టారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం
## రాజేశ్వరి ప్రచారానికి గ్రామస్తుల బ్రహ్మరథం



**సత్తుపల్లి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గంలోని రాజకీయ విజ్ఞతకు పేరుగాంచిన మేజర్ పంచాయతీ కిష్టారం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీకి తలపడుతున్న అభ్యర్థులు పోటాపోటీ ప్రచారం కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరి ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని 10,11,12 వ వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం ప్రారంభించిన మొదటి రోజు నుండి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ గ్రామంలోని ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను గుర్తిస్తూ తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారానికి ప్రముఖ పార్టీల కార్యకర్తలు, నాయకులు నరుకుళ్ళ రాజేశ్వరి తో ర్యాలీలో పాల్గొని గ్రామస్తుల ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ ప్రచారానికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో భాగంగా రాజేశ్వరి మాట్లాడుతూ సింగరేణి ప్రభావంతో కిష్టారం అనేక అవస్థలు పడుతుందని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులు సేకరించి గ్రామంలో నిర్వీర్యమైన డ్రైనేజీ వ్యవస్థను, త్రాగునీటికి ఆర్.ఓ ప్లాంట్ల నిర్మాణం చేపడతానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరుకుళ్ళ అప్పారావు, మాజీ సర్పంచ్ మలకలపాటి విష్ణువర్ధన్ రావు, రావి నాగేశ్వరరావు, నరుకుళ్ళ రవి, గుడ్లూరు రవి, కొలపనేని ధనుంజయ్, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభాకర్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# పసుమర్తి కృష్ణారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ కాలనీకి చెందిన పసుమర్తి కృష్ణ రావు ఇటీవల హార్ట్‌కు స్టెంట్ వేయించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## త్వరలో రాజీవ్ చౌక్ సుందరీకరణ పనులు, రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరం నడిబొడ్డున టవర్ సర్కిల్ దగ్గరి ప్రధాన కూడలి గతంలో అల్ఫా చౌరస్తాగా పిలువబడుతుండేది. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన తరువాత రాజీవ్ చౌక్ గా మారింది. గత ప్రభుత్వంలో నగరంలో జరిగిన స్మార్ట్ సిటీ పనులలో రాజీవ్ చౌక్ ను సుందరీకరణ చేయకుండా వదిలిపెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్నటి వరకు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు కు సుడా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. అందులో భాగంగా ఆదివారం మున్సిపల్ అధికారులు పాత రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించడం జరిగింది.

## వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్





**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) కరీంనగర్ టౌన్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ శుక్రవారం నాకా చౌరస్తా సమీపంలో నూతనంగా ప్రారంభమైన మన్సూర్ టెక్స్‌టైల్స్, టైలర్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక వ్యాపారులు ఆర్థికంగా ఎదగడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. నాణ్యమైన వస్త్రాలు, మెరుగైన సేవలతో వినియోగదారుల ఆదరణ పొందాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏనుగు రాములు మరణవార్త దిగ్భ్రాంతిని కలిగించింది

**ఆత్మీయులను కోల్పోవడం చాలా బాధాకరం**

**బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏనుగు రాములు మరణవార్త దిగ్భ్రాంతిని కలిగించిందని, ఆత్మీయులను కోల్పోవడం చాలా బాధాకరమని బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు అన్నారు. ఖమ్మం నగరంలోని నాలుగవ తరగతి ఉద్యోగులకాలనీ (కరుణగిరి) ప్రాంతంలో నివాసముంటున్న యువ నాయకుడు ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు ఆదివారం ఉదయం మరణించారు. వారి మరణవార్త తెలిసిన వెంటనే బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు హుటాహుటిన వారి ఇంటి వద్దకు వెళ్లి ఇంటి పెద్దదిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కొన్ని సంవత్సరాల నుంచి రాములుతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేస్తూ వారి మరణవార్త చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మృతుని పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనమైన నివాళులర్పించారు. తదనంతరం దహన సంస్కరణల నిమిత్తం తనకున్న ఆత్మీయ అనుబంధంతో తక్షణ సహాయంగా 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. నివాళులర్పించిన వారిలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, కాటన్ కొమరయ్య, నాగులు మరాఠీ, సిహెచ్ వీరభద్రం, లింగారెడ్డి, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో వర్గ పోరు: సింగాపురం పంచాయతీ ఎన్నికల్లో రెండు ముక్కలు!




**హుజూరాబాద్,డిసెంబర్14 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వొడితల ప్రణవ్ సొంత గ్రామమైన సింగాపురం గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆ పార్టీలో తీవ్ర సంక్షోభానికి దారి తీశాయి. జరగబోయే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా రెండు వర్గాలుగా చీలిపోవడంతో, స్థానికంగా ఒక వర్గం తమ పట్టు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.సింగాపురంలో కాంగ్రెస్ వర్గాలు ముక్కలవడం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఒక వర్గం ఇన్‌ఛార్జి వొడితల ప్రణవ్, కౌరు సుగుణాకర్ రెడ్డిల మద్దతుతో కల్వల సంపత్ కుమార్‌ను సర్పంచ్ అభ్యర్థిగా బలపరుస్తోంది. దీనికి భిన్నంగా, రెండవ వర్గం నాయకులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డిల నేతృత్వంలో నీరటి రవిని రంగంలోకి దించింది.మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నప్పటికీ, ప్రధాన పోరు మాత్రం ఈ రెండు కాంగ్రెస్ వర్గాల అభ్యర్థుల మధ్యే రసవత్తరంగా నడుస్తోంది. సింగాపురంపై ఒక వర్గానికి ఉన్న పట్టును సొంత పార్టీ శక్తే చీల్చివేస్తుండటంతో, స్థానికులు చర్చించుకుంటున్నారు.మరోవైపు, గుడిపాటి సరిత జయపాల్ రెడ్డిల మద్దతు ప్రకటించిన నీరటి రవి అభ్యర్థిత్వం జోరుగా దూసుకుపోతోంది. ఆయన విజయ అవకాశాలు మెరుగ్గా ఉండటమే కాకుండా, గ్రామ ప్రజల మద్దతును అందిపుచ్చుకుని గెలుపు అంచున నిలిచారని విశ్వసనీయ సమాచారం. గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తుంచుకుని, వారు నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నట్లుగా గ్రామ ప్రజలలో బలంగా చర్చలు వినిపిస్తున్నాయి.సొంత గూటిలోనే ఇంతటి అంతర్గత పోరు జరుగుతున్నప్పటికీ, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ అంతర్గత దాడిని చూస్తూ ప్రేక్షక పాత్ర వహించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సింగాపురం ప్రజలు ఈ అయోమయానికి గురై, ఈ వర్గపోరు ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## రెండో దశలోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పుంజుకున్న బీజేపీ...

- 98 స్థానాల్లో పోటీ చేసి 29 స్థానాలను కైవసం చేసుకన్న బీజేపీ.
- గన్నేరువరం, మల్యాల, తంగెళ్లపల్లి, శంకరపట్నం మండలాల్లో 4 స్థానాల చొప్పున గెలిచిన బీజేపీ.
- తుది దశ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించేలా బీజేపీ ప్రణాళిక.
- పోటీ చేస్తున్న అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.



**కరీంనగర్ జిల్లా,డిసెంబర్14(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వెల్లడైన గ్రామ పంచాయతీ రెండో దశ ఎన్నికల ఫలితాల్లోనూ భారతీయ జనతా పార్టీ పుంజుకుంది. మొత్తం 98 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 29 స్థానాలను కైవసం చేసుకుంది. మరో 20 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచింది. ఈ రెండో దశ ఎన్నికల్లో భాగంగా గన్నేరువరం మండలంలోని పీచుపల్లి సర్పంచ్ స్థానాన్ని బీజేపీ అభ్యర్థి రాజిరెడ్డిని గ్రామస్థులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. దీంతో రెండో దశ ఎన్నికల్లో బీజేపీ 30 స్థానాలను సాధించినట్లయింది. ఇక మండలాల వారీగా సాధించిన ఫలితాల విషయానికొస్తే.. అత్యధికంగా గన్నేరువరంలో 5 శంకరపట్నం, మల్యాల, తంగెళ్లపల్లి మండలాల్లో నాలుగు చొప్పున గ్రామ పంచాయతీలను బీజేపీ కైవసం చేసుకుంది.తొలిదశ ఎన్నికల్లో 42 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మరో 8 స్థానాల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులు బీజేపీలో చేరారు. రెండో దశ ఫలితాలను కలిపితే ఇప్పటి వరకు 79 స్థానాలను బీజేపీ వశమయ్యాయి. ఈనెల 17న జరగబోయే తుది దశ ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలను కైవసం చేసుకోవాలని కేంద్ర మంత్రి ప్లాన్ రూపొందించారు. ఈ మేరకు మండలాల వారీగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తున్న గ్రామాలను లిస్ట్ చేశారు. ఆయా పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులు విజయం సాధించేందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందించారు. చివరి రెండ్రోజులు ఆయా అభ్యర్థులంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి సూచించారు.

## గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు

**- బిఆర్ఎస్ జెండా కప్పుకున్న భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్**

**సాదరంగా స్వాగతించిన ఎంపీ వద్దిరాజు**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గండిపడింది. నియోజకవర్గంలో కీలకమైన టేకులపల్లి మండలంలో గట్టిపట్టున్న నేతలుభూక్య దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ లు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం గులాబీ గూటికి చేరారు. ఈ ఇరువురు నేతలను ఎంపీ రవిచంద్ర.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఫోన్లో మాట్లాడించారు. ఆయన సూచన మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఈ ఇద్దరు కీలకమైన నేతలను పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్ జెండాను మోసిన తన కుటుంబానికి సర్పంచ్ సీటు ఇవ్వమని ప్రాధేయపడ్డా.. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీటు ఇవ్వకుండా మోసం చేశారనే మనో వేదనతో ఆ పార్టీని వీడి, బీఆర్ఎస్ లో చేరడానికి సిద్ధపడ్డ దళ్ సింగ్ నాయక్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈయనతో పాటు మరో కీలకమైన నేత, టేకులపల్లి సొసైటీ ఛైర్మన్ లక్కినేని సురేందర్ కూడా కాంగ్రెస్ ను వీడి తిరిగి బిఆర్ఎస్ లో కొనసాగడానికి సిద్ధపడ్డారు. అదే విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పునరాహ్వానం పలికారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర టేకులపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. వీరితోపాటు చుక్కాలబోడు తండా, ఎక్స్ఛేంజ్ దాసు తండా లో ఏకగ్రీవంగా ఎన్నికైన 11 మంది గ్రామ వార్డు మెంబర్లు, సిపిఐ ఎంఎల్ పార్టీకి చెందిన మాజీ దళ కమాండర్ పూనెం నర్సయ్యలు కూడా ఎంపీ రవిచంద్ర సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, నాయకులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ దేవాలయంలో సామూహిక హనుమాన్ వ్రతం ఘనంగా నిర్వహణ...







**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ పరబ్రహ్మానందగిరి స్వామీజీ పంచముఖ హనుమాన్ పీఠం ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 జంటలు పాల్గొని హనుమాన్ వ్రతం నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచముఖ హనుమాన్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పరబ్రహ్మానందయ్య స్వామీజీ మాట్లాడుతూ.. గత 33 సంవత్సరాలుగా అన్నం వ్రతం నిర్వహిస్తున్నామని తెలిపారు. సత్యనారాయణ వ్రతాలకంటే పూర్వమే హనుమాన్ వ్రతాలు ఉన్నాయని పేర్కొన్నారు. హనుమాన్ వ్రతం చేయడం వల్ల దృష్టి, గ్రహ దోషాలు తొలగిపోతాయని, అతి బలవంతుడైన ఆంజనేయస్వామి భక్తులకు సకల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు ప్రసాదిస్తారని అన్నారు. భూత, పేత బాధలు తొలగించే శక్తి హనుమాన్ వ్రతాలకు ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బుస శ్రీనివాస్, ఆలయ అర్చకులు శ్రీమాన్ శ్రీ దేవున పెల్లి రమేష్, తోట రాజేందర్, దేవిశెట్టి హనుమాన్లు, పెట్టిన స్వామి, ఆదిమూల విద్యాసాగర్, బెల్లం నరేందర్, గంగిశెట్టి సత్యనారాయణ, రామిడి నందం, ఎం. సాని రవీందర్, కడార్ల వేణుగోపాల చారి, పాత విశ్వనాథం, అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగా, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది భక్తులు హాజరయ్యారు.అనంతరం హనుమాన్ యజ్ఞం, హోమ కార్యక్రమాలు నిర్వహించగా, సత్యలక్ష్మి-గర్రెపల్లి సత్యనారాయణ, గంప జగన్ దంపతులు తదితరులు హనుమాన్ హోమ యోగ్య ంలో పాల్గొన్నారు. చివరగా ప్రసాద వితరణతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజలకోసం పనిచేసే వారిని గెలిపించండి: సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు





**వేంసూరు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామంలో సీపీఎం బలపరిచిన సర్పంచ్ అర్వపల్లి నరసింహారావు, వార్డు సభ్యులు గెలుపు తథ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న నున్నా మాట్లాడుతూ కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై నేడు ఎంతైనా ఉందన్నారు. అనంతరం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా రాజీలేని పోరాటాలు చేసే సీపీఎం అభ్యర్థులను ప్రజలు పార్టీలకతీతంగా గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. వ్యూహాత్మకంగా పని చేస్తే సీపీఎం బలపరిచిన సర్పంచ్ అర్వపల్లి నరసింహారావు వార్డు సభ్యులు గెలుపు ఖాయం అని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు సూచించారు. ప్రతి వార్డుకు ప్రత్యేక బాధ్యుడును కేటాయించి పని చేయాలన్నారు. సమిష్టి కృషితోనే నా గెలుపు, వార్డు సభ్యుల గెలుపు సాధ్యమవుతుందని అందరూ కష్టపడి పని చేయాలని సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ అర్వపల్లి నరసింహారావు తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు అర్వపల్లి గోపాలరావు, కొత్తా సత్యనారాయణ, మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, అర్వపల్లి వెంకటేశ్వరరావు, జగం వెంకటేశ్వరరావు, గోదా మధు, నున్నా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు బీసీ జేఏసీ ఘన సత్కారం

**బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలనే బిల్లుకు అభినందనలు**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు, బీసీ జేఏసీ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. బీసీ వర్గాల హక్కుల సాధన దిశగా కీలక ముందడుగుగా భావిస్తున్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని కోరుతూ పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణ, జేఏసీ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు ఎంపీ రవిచంద్రను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఎంపీ రవిచంద్ర చేస్తున్న కృషి ప్రశంసనీయమని వారు కొనియాడారు.నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు న్యాయమైన వాటా కల్పించేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇది దేశవ్యాప్తంగా బీసీ వర్గాలకు ఆశాకిరణంగా మారిందన్నారు. ఈ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. బీసీలకు సామాజిక న్యాయం అందించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంటు వేదికగా నిరంతరం పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. బీసీ జేఏసీ నాయకులు, కార్యకర్తల మద్దతు తనకు మరింత బలం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ రవిచంద్రకు సంఘీభావం తెలిపారు.

# సామాజిక కార్యకర్త సమద్ నవాబ్ మృతికి కరీంనగర్‌లో సంతాప సభ...



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 14(పిసిడబ్ల్యూ న్యూస్):** అంజుమన్ తరఖీ? ఉర్దూ, ఖాదిమాన్-ఎ-మిల్లత్ మరియు మస్జిద్ అఫ్జల్ బియాబానీ సంయుక్త ఆధ్వర్యంలో, సామాజిక కార్యకర్త అల్హాజ్ మహమ్మద్ అబ్దుల్ సమద్ నవాబ్ ఆకస్మిక మృతికి సంతాపం తెలుపుతూ ఆదివారం ఎస్.ఎస్. గార్డెన్‌లో సదర్ ఖాజీ అహ్మద్ మన్కబత్ షా ఖాన్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు.వివిధ సిద్ధాంతాలకు చెందిన మత పండితులు, పట్టణ ప్రముఖులు మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వక్తలు సమద్ నవాబ్ చేసిన సామాజిక మరియు సమాజ సేవలను గుర్తుచేసుకుని, ఆయనకు ఘన నివాళు లర్పించారు.సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ అధ్యక్షుడు ముఫ్తీ నదీముద్దీన్ సిద్ధిఖీ మాట్లాడుతూ, దివంగత సమద్ నవాబ్ సేవలు మరువలేనివని అన్నారు. ఆయన అసంపూర్తిగా వదిలివెళ్లిన లక్ష్యాలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి పూర్తి చేయాలని ఆయన అక్కడివారికి పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితులను నొక్కి చెబుతూ, సమాజంలో ఐక్యత మరియు సంఘటన అవసరమని పిలుపునిచ్చి, సామూహిక సామరస్యం యొక్క సందేశాన్ని అందించారు. దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని మరియు ఆయన హోదా ఉన్నత స్థానానికి చేరాలని ప్రార్థిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.ముఫ్తీ గయాస్ మొహియుద్దీన్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, సమద్ నవాబ్ ఒక సంస్థ లాంటి వారని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి కష్టకాలంలో, ముఖ్యంగా అంత్యక్రియల ఏర్పాట్లలో ఆయన అందించిన సేవలు అత్యంత ప్రశంసనీయమైనవి మరియు ఆదర్శప్రాయమైనవి. భయం మరియు గందరగోళం మధ్య కూడా, ఆయన మానవత్వానికి సేవ చేసే బాధ్యతను కొనసాగించారు.మౌలానా ఖాజా అలీముద్దీన్ నిజామీ మాట్లాడుతూ, దివంగతుడు ఒక విశిష్ట వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ ప్రతినిధి ఖైరుద్దీన్ ఆయనను చురుకైన మరియు అంకితభావం గల సామాజిక కార్యకర్తగా అభివర్ణించి, ఆయన చేసిన సేవలను ప్రశంసించారు.ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, దివంగత సమద్ నవాబ్ యొక్క సద్గుణాలను మరియు పనులను హైలైట్ చేస్తూ, నేటి కాలంలో సామాజిక సేవ తరచుగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం జరుగుతుందని, కానీ సమద్ నవాబ్ నిజాయితీతో మరియు నిస్వార్థంగా మానవాళికి సేవ చేసి, తద్వారా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకుని, అందరికీ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.పదవీ విరమణ పొందిన తహసీల్దార్ మరియు సమద్ నవాబ్ యొక్క న్యాయ సలహాదారు ఎం.ఎ. ముజీబ్ మాట్లాడుతూ, సమద్ నవాబ్ చేపట్టిన కొన్ని ప్రభుత్వ ప్రక్రియలకు సంబంధించిన పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ముందుకు తీసుకువెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా హజ్ కమిటీ ప్రెసిడెంట్ రియాజ్ అలీ రజ్వీ అతన్ని నిజమైన మరియు అలసిపోని పోరాట యోధుడు అని పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ఇమాముద్దీన్ మాట్లాడుతూ.. సమద్ నవాబ్ అసాధారణమైన, అసాధారణమైన వ్యక్తి అని, ఆయన లాంటి సామాజిక సేవ ఇతరులకు సాధ్యం కాదని అన్నారు. హాఫీజ్ మరియు ఖారీ మౌలానా సయ్యద్ షా మహమ్మద్ ఖాద్రీల పవిత్ర పఠనంతో సంతాప సభ ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎం.ఎ.హమీద్, సర్వర్ షా బియాబానీ, సదాతుల్లా ఖురేషి, ఫసియుద్దీన్, ఖాదర్, మక్బూల్ హుస్సేన్, అయ్యూబ్ షరీఫ్, ముఖరం, జాకీ, జియావుల్లాఖాన్, మృతుడి కుమారులు అబ్దుల్ అహద్ నవీద్, నవాజ్, అతని సోదరులు అబ్దుస్, సలీం, సలీం, సలీం, సలీం, సల్మాన్, సబీల్, సాహిల్, షియాన్ మరియు ఇతర కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# జనంలో ఉండడమే కమ్యూనిస్టుల పని



**వేంసూరు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**అనునిత్యం జనంలో ఉండడమే కమ్యూనిస్టుల పని అని అప్పుడే జనాదరణ లభిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వేంసూరు, మర్లపాడు గ్రామాలలో పర్యటించిన నున్నా సీపీఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు రాయల రాణీ రుద్రమ్మదేవి, బొందల యాకోబు లు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో కలసి అభినందించారు. గెలుపోటములు సహజమని ప్రజలను చైతన్యం చేయడం ద్వారా నిజమైన గెలుపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్,జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు,సీనియర్ నాయకులు కొత్తా సత్యనారాయణ,మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,డంకర శ్రీను,చావా రమేష్,పొన్నంపల్లి ప్రసాద్,పూరేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

**- రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు**

**- రెండవ విడతలో 2,26,417 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం**

**- కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఖమ్మం జిల్లాలోని 6 మండలాల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రెండవ విడత 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 91.21 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.78 శాతం, 11 గంటలకు 64.32 శాతం, 1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. రెండవ విడత పోలింగ్ నిర్వహించిన కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం, కూసుమంచి మండలంలో 90.92 శాతం, ముదిగొండ మండలంలో 91.52 శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండలంలో 91.57 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా రెండవ విడతలో 91.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, రెవెన్యూ సిబ్బంది,టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో బీఆర్ఎస్ ప్రచార జోష్

**- పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**సత్తుపల్లి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండలంలో కొత్తూరు గ్రామంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కొత్తూరు గ్రామంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలో రైతు వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయం, ఆరోగ్య సబ్ సెంటర్, వైకుంఠధామం నిర్మాణం చేయడంతో పాటు, సుమారు 90 శాతం సీసీ రోడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా పంచాయతీకి కొత్త ట్రాక్టర్‌ను అందజేశామన్నారు.తమ పాలనలో గ్రామం ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు ను పొందినట్లు గుర్తుచేసారు. గ్రామాభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇనంపూడి సత్యనారాయణ తో పాటు వార్డ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టా దంపతులే నా రాజకీయ గురువులు

**సర్పంచ్ అభ్యర్థి యండి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్**

**మంత్రులు తుమ్మల,పొంగులేటి,ఎమ్మెల్యే సహకారంతో పనిచేస్తా**

**వేంసూరుకు పెద్ద పాలేరునై సేవ చేస్తా**

**ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసి గ్రామ రూపురేఖలు మారుస్తా**



**సత్తుపల్లి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తన రాజకీయ గురువులు మట్టా దంపతులేనని తనపై నమ్మకం తో వేంసూరు ప్రజలకు సేవ చేసుకోవడానికి తనను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ కి నిలబెట్టినందుకు జీవితాంతం వారికి రుణపడి ఉంటానని ఆలీ అహ్మద్ అన్నారు. ఎమ్మెల్యే మట్టా దంపతుల కుటుంబానికి ప్రజల్లో ఉన్న మంచి పేరును మరింత పెరిగేలా కష్టపడి పని చేస్తానని అన్నారు.బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా దంపతుల అండదండలతో వేంసూరు గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమంలో అన్ని రంగాల్లో దూసుకుపోతున్న సందర్భంగా వేంసూరు గ్రామ రూపురేఖలు మారుస్తానని, అన్ని వర్గాల వారిని కలుపుకొని పోతూ వారికి ప్రభుత్వ పథకాలను అందించడంలో సమన్యాయం చేస్తానని, గ్రామ పెద్దలు అందరి సహకారంతో గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామానికి పెద్ద పాలేరుగా సేవలందిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి యండి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు. గ్రామంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పెన్షన్ లు, యస్సీ యస్టీ బీసీ మైనారిటీ ఋణాలు, తాగునీటి సౌకర్యం, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు, గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత , గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కుక్కల బెడద కోతుల బెడద, దోమలు,ఈగల బెడద లేకుండా చేసి విద్య, వైద్యం,చెరువులు కుంటలు సాగునీరు తదితర సమస్యలు రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ల సహకారం తో పరిష్కరిస్తానని అన్నారు.

# ప్రశాంతంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**● గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ● పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళపాడు, ముదిగొండ, నేలకొండపల్లి, ముజ్జిగుడెం, రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటిగంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు.




# మడిపల్లి సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బుర్ర రంజిత్ గౌడ్





**హన్మకొండ, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బుర్ర రంజిత్ గౌడ్ తన సమీప ప్రత్యర్థిపై 20 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మడిపల్లి గ్రామ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ఇంచార్జి అటికం రవీందర్ గౌడ్, సంగాల విక్టరీ బాబు నూతన సర్పంచ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది ఈ సందర్భంగా కందుకూరు చంద్రమోహన్, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్ యాదవ్, జైగిరి మాజీ సర్పంచ్ రాజు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జన్ను కిషన్ మడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్రామ యూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో పని చేస్తే విజయం మనదే...

●ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర







**కల్లూరు, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఐక్యమత్యంతో పని చేస్తే విజయం మనదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలో పెద్ద కోరుకొండి, వెన్నవల్లి పలు గ్రామాలలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థులను, ఆయా గ్రామాల వార్డు సభ్యులను వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారములో పాల్గొని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని తెలిపారు. ఈనాడు మాకు ఓటేస్తేనే సంక్షేమ పథకాలు వస్తాయని అధికార పార్టీ బెదిరింపులకు పాల్పడుతుందని సండ్ర విమర్శించారు. అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ స్థాయిని మరచి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. గతంలో ఎప్పుడు ఏనాడు బెదిరింపు రాజకీయాలకు పాల్పడలేదని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆడబిడ్డలకు సారే ఇచ్చి కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందించామని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ఈనాడు తులం బంగారం ఇస్తారని వాగ్దానం చేసిన ప్రభుత్వం తులం బంగారం ఏమైందో చెప్పాలని ఆయన విమర్శించారు. పింఛన్లు పెంచిస్తామని చెప్పిన వాగ్దానం ఏమైపోయిందో అర్థం కావట్లేదని ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ విషయాలు గమనంలోకి తీసుకొని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మచ్చ హనుమంతరావు, నున్న నాగార్జున, మాజీ ఎంపీటీసీ కే చిట్టిబాబు, జే వెంకటేశ్వరావు, మచ్చ రామారావు, మాజీ ఉపసర్పంచ్ ఖమ్మంపాటి చెన్నయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పు సుబ్బారావు , మత్తి సత్యం, ఖమ్మంపాటి సుందర్రావు, మేడి సీతయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఇనుపనూరి మోహన్ రావు, వేల్పుల దేవదానం, బొల్లిపోగు వెంకటి పలువురు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్

● అనడమే కాదు..చేతల్లో చూపించారు ● డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులకు ముస్లిం సోదరుల బిక్ష ఏర్పాటు





**వరంగల్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనడమే కాదు..చేతల్లో చూపించారు వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయూబ్. గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ కాశీబుగ్గలో ఆదివారం అయ్యప్ప స్వామి దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజలకు ఆ అయ్యప్ప స్వామి ఆశీసులు ఉండాలని హిందూ, ముస్లిం భాయ్ బాయి అనే సోదరభావంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఏర్పాటుచేసిన అన్నదానం కాంగ్రెస్ పార్టీ యొక్క లౌకికవాదానికి నిదర్శనమని అన్నారు. తదనంతరం నల్లగొండ రమేష్, మాట్లాడుతూ సోదరుడు అయూబ్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇది కులమతాలకు అతీతంగా ఒక సంకేతం అని మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చాలా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, యువజన విభాగ అధ్యక్షులు కొరివి పరమేష్, తూర్పు సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ కోదాటి అనిల్, గోరంటలు రాజు, 21వ డివిజన్ సీనియర్ నాయకులు హాజం,ఆలయ అధ్యక్షులు నూతన ఏకాంబరం, కాశీబుగ్గ నాయకులు సతీష్, అయ్యప్ప భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి, ఇమ్రాన్, సునీల్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామమే జగత్ రక్ష

హైందవ ఐక్యతే యావత్ భారతావనికి శ్రీరామరక్ష

సత్సంగ సమావేశంలో ముఖ్య అతిథి బండారి రమేష్



**షాద్ నగర్, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైందవ ఐక్యతే భారతావనికి శ్రీరామరక్ష అని, శ్రీరామ నామమే జగత్ రక్ష అని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర ప్రముఖ్ బండారి రమేష్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని భగీరథ కాలనీ డ్రీం విల్లాస్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో విశ్వహిందూ పరిషత్ పానుగంటి రోజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సత్సంగ్ సమావేశానికి బండారి రమేష్ హాజరయ్యారు. ఈ సత్సంగ్ సమావేశంలో బండారి రమేష్ మాట్లాడుతూ కలియుగంలో మన యావత్ మానవాళి ఆ యుగపురుషుడు, పితృ వాక్య పాలకుడు, ఏక పత్నీ వ్రతుడు అయినటువంటి శ్రీరాముడి బాటలో నడుచుకోవాలని తెలియచేశారు. ఈ యొక్క సత్సంగ సమావేశంలో విహెచ్ పి విభాగ్ సహ కార్యదర్శి మఠం రాచయ్య, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయురాలు గంతల భాగ్యవతి,నరహరి, యోగ పానుగంటి శశిధర్, రంగయ్య, బాలబ్రహ్మాచారి, హనుమంత్ రెడ్డి, కోటేష్, హరిత, కాలనీ పెద్దలు, మహిళామణులు యువతి, యువకులు పాల్గొనడం జరిగింది.

# సిరిపురం గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి సర్పంచ్ సిరిపురం



**రామన్నపేట 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన బిజెపి బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి500 కు ఓట్ల పైన మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి గెలుపొందినారు సిరిపురం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీ ఊరి బిడ్డనైన నన్ను ఆదరించినందుకు గ్రామంలో అమ్మలకు అక్కలకు అన్నలకు తమ్ములకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి పేదవాడికి అంది స్తానని నన్ను సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళల రుణపడి ఉంటానని సిరిపురం గ్రామ సర్ప ంచ్అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపినారు

# సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య









**హన్మకొండ, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హన్మకొండ సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో మహిళల తో కలిసి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి సమాజం వరకు విలువలను నిలబెట్టేది మహిళలేనని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, విద్య, ఉపాధి, నాయకత్వంలో మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్మస్ సందేశమైన సేవ, త్యాగం, మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా రెండు ప్రైవేటు బిల్లులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు సెలవుతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఒక బిల్లును ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. అలాగే ఒంటరి మహిళలు, వితంతువులకు కేంద్ర ప్రభుత్వం ఆధార వేతనాలు, గృహ భద్రత కల్పించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్ అరుణ కుమారి, ఎమ్మెల్యే సతీమణి నీలిమ రెడ్డి, మరియు సునిత ఆనంద్, సీబీసీ ప్రెసిడెంట్ విజయ్ స్వరూప్, పాస్టర్ నిరంజన్ బాబు, సెక్రెటరీ శాంత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభించిన నాగుర్ల

●పార్లర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు....





**పరకాల, డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా శక్తి పార్లర్ ను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శక్తి డైరీలో ఏజెంట్ గా తీసుకొని పార్లర్ ప్రారంభిస్తున్న నిర్వాహకులు సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గందె వెంకన్న వరికెల కిషన్ రావు డైరీ ఏరియా మేనేజర్ సురేష్,అశోక్, సాగర్, ఓదెలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వెలికి తీయాలి: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

- జర్నలిస్ట్ సాయినాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



**షాద్ నగర్,డిసెంబర్ 14 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రటరీ సాయినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమన్నారు. వార్తల ద్వారా సమస్యలను మాత్రమే కాకుండా, వాటికి పరిష్కార మార్గాలు కూడా సూచించే దిశగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా, నిజాయితీతో, నిర్భయంగా జర్నలిజం కొనసాగించాలని సూచించారు. జర్నలిస్టులు ప్రజల గొంతుకగా మారి, పాలకులకు ప్రజా సమస్యలను గుర్తు చేసే బాధ్యత వహించాలని తెలిపారు. మీడియా ద్వారా వెలువడే ప్రతి కథనం సమాజంపై ప్రభావం చూపుతుందని, ఆ బాధ్యతను గుర్తించి వృత్తిపరమైన విలువలతో ముందుకు సాగాలని కోరారు.అనంతరం సాయినాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

### ఊరించి ఉసూరుమనిపించి

# మెస్సీ షో సోసోగా



అర్జెంటీనా సాకర్ స్టార్ లియోనల్ మెస్సీ 'గోట్' షో ఆదిలోనే ఊరించి ఉసూరుమనిపించింది. కోల్‌కతాలో మెస్సీ పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయగా, హైదరాబాద్ షో.. సోసోగా సాగింది. కోల్‌కతా ఘటన ద ృష్టిలో పెట్టుకున్న నిర్వాహకులు హైదరాబాద్‌లో అది పునరావ ృతం కాకుండా అభిమానులపై తీవ్ర ఆంక్షలు విధించారు. చిన్నా, పెద్ద లేకుండా తమ అభిమాన ఆటగాన్ని ప్రత్యక్షంగా చూద్దామనుకున్న ఫ్యాన్స్‌ను ఇబ్బందులకు గురిచేశారు. వాటర్‌బాల్స్‌ను స్టేడియంలోకి తీసుకురాకుండా అడ్డుకున్న నిర్వహకులు కనీసం ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఊదరగొట్టిన దానికి పూర్తిగా భిన్నంగా మెస్సీ హైదరాబాద్ పర్యటన కొనసాగింది. స్టేడియం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల పేరిట అభిమానులను విసిగించారు. సీఎం రేవంత్‌రెడ్డి వన్ మ్యాన్ షోతో సహచర మంత్రులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్‌లో అర్జెంటీనా సాకర్ స్టార్ లియోనల్ మెస్సీ షో అభిమానుల అంచనాలు అందుకోలేకపోయింది. శనివారం ఉదయం కోల్‌కతాలో జరిగిన ఘటన ఇంకా కండ్ల ముందు కదలాడుతుండానే హైదరాబాద్‌లో అడుగుపెట్టిన మెస్సీ తొలుత శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లాడు. అక్కడ ఎంపిక చేసిన కొద్ది మంది(ఒక్క ఫొటోకు రూ.10 లక్షలు) అతిథులతో కలిసి ఫొటోలు దిగారు. ఆ తర్వాత రాత్రి 7 నుంచి 7.30 ప్రాంతంలో ఉప్పల్ స్టేడియానికి మెస్సీ చేరుకోవడానికి ముందు మ్యూజికల్ కన్సర్ట్ ఏర్పాటు చేశారు. అభిమానులను అలరించేందుకు గాను టాలీవుడ్ ప్రముఖ సింగర్లు రాహుల్ సిప్లిగంజ్‌తో పాటు మంగ్లీతో పాటలు పాడించారు. ఆ తర్వాత లేజర్ షోలో మొదట మెస్సీ చిత్రం కనిపించగానే స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. మెస్సీ తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో ప్రత్యక్షం కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. రాహుల్‌ను అనుసరిస్తూ ఆఖరికి రేవంత్‌రెడ్డి ఫొటోతో లేజర్ షో ముగిసింది. మెస్సీ లేకుండానే మ్యాచ్‌నిరీ?త షెడ్యూల్ కంటే ఆలస్యంగా రాత్రి 7.50కు ఎగ్జిబిషన్ మ్యాచ్ మొదలైంది. 7 సైడ్‌తో ఓవైపు సింగరేణి ఆర్‌ఆర్-9, మరోవైపు మెస్సీ టీమ్ బరిలోకి దిగింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఆర్‌ఆర్-9 టీమ్‌కు సింగరేణి సంస్థ స్పాన్సర్‌గా వ్యవహరించింది. మ్యాచ్‌లో సాధారణ ఫుట్‌బాల్ మైదానానికి భిన్నంగా అందులో సగం ఉండేలా విధంగా డిజైన్ చేశారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోని పిచ్‌లను ద ృష్టిలో పెట్టుకుని నిర్వాహకులు చిన్న సైజుకు పరిమితమయ్యారు. మొదట కొద్దిసేపు బాలబాలికలు తమ ఫుట్‌బాల్ స్కిల్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో ఆర్‌ఆర్ టీమ్ 3-0 ఆధిక్యం ప్రదర్శించింది. మ్యాచ్ మొదలైన కొద్దిసేపటికి రేవంత్‌రెడ్డి మైదానంలోకి రాగా, మెస్సీ మాత్రం స్టేడియం డగౌట్‌లోనే ఉండిపోయాడు. ఇది గమనించిన అభిమానులు మెస్సీ మెస్సీ అంటూ అరిచారు. ఫ్యాన్స్ సందడితో మెస్సీ మైదానంలోకి రాగా, పిల్లలతో కలిసి తనదైన శైలిలో బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. మొదట ప్రచారం చేసినట్లు రేవంత్‌తో మెస్సీ ఆడుతాడన్న దాన్ని అబద్ధమని నిరూపిస్తూ సహచర ప్లేయర్లు లూయిస్, రోడ్రిగోతో కలిసి బంతిని స్టాండ్లలోకి కిక్ చేయడంతో ఫ్యాన్స్ ఫుల్ కుష్ అయ్యారు. దీంతో రేవంత్, మెస్సీ కలిసి ఆడేది లేకుండానే మ్యాచ్ ముగిసింది. ఆ తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లోనూ రేవంత్ గోల్ కొట్టినా..మెస్సీ అంతగా ఆసక్తి కనబర్చలేదు. నిర్వాహకుల ఒత్తిడి మేరకు మైదానంలో ఒక్కో దగ్గర కొద్దిసేపు పిల్లలతో కలిసి మెస్సీ సరదాగా ఆడి ఫొటోలకు ఫోజిచ్చాడు. ఈ క్రమంలో తన మనువడితో రేవంత్ సాకర్ ఆడించే ప్రయత్నం చేశారు. మీడియాకు వెండర్ పాస్‌లుసాయంత్రం స్టేడియంలో మెస్సీ షో మొదలయ్యే వరకు మీడియాకు పాస్‌ల విషయంలో తీవ్ర సందిగ్ధత కొనసాగింది. అసలు పాస్‌ల విషయంలో ఎవరిని సంప్రదించాలో తెలియక అటు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు తలలు పట్టుకున్నారు. మెస్సీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ప్రచారం విషయంలో పట్టపగ్గాలు లేకుండా వ్యవహరించిన ప్రభుత్వం మీడియా ప్రతినిధులకు పాస్‌లు ఇవ్వలేకపోయింది. పాస్‌ల కోసం అటు సీఎంవోతో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(సాట్స్)ను సంప్రదించినా లాభం లేకపోయింది. మాకేం సంబంధం లేదన్నట్లు వారు వ్యవహరించిన తీరు మీడియా ప్రతినిధులకు ఆగ్రహం తెప్పించింది. చివరికి మూడు గంటల నిరీక్షణ తర్వాత నిర్వాహకులు ఇచ్చిన వెండర్ పాస్‌లతో స్టేడియంలోకి ప్రవేశించాల్సి వచ్చింది. ఇన్నేండ్లలో ఉప్పల్ స్టేడియంలో ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదని పలువురు మీడియా ప్రతినిధులు వాపోవడం కొసమెరుపు. ఖాళీ స్టాండ్లుమెస్సీ షో జరిగిన ఉప్పల్ స్టేడియం స్టాండ్లు ఖాళీగా కనిపించాయి. భారీ సంఖ్యలో జనం వస్తారని నిర్వాహకులు వేసిన అంచనాలు పూర్తిగా తలకిందులు అయ్యాయి. చాలా వరకు స్టేడియంలోని స్టాండ్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో లేకపోవడంతో చాలా సేపు పూర్తి స్థాయి ఫ్లడ్‌లైట్లు లేకుండానే కార్యక్రమాన్ని కొనసాగించారు. గులాబీ రంగులో ఉన్నాయని. మీడియా ప్రతినిధులకు ఇచ్చే పాస్‌లు గులాబీ రంగులో ఉన్నాయన్న కారణంగా దూరం పెట్టినట్లు తెలిసింది. రాచకొండ కమిషనరేట్‌కు చెందిన ఒక పోలీస్ ఉన్నతాధికారి ఈ విషయం గమనించి పాస్‌లు మొత్తం తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో చేసేదేమి లేక నిర్వాహకులు తలలు పట్టుకున్నారు. ఇటు మీడియా వాళ్లకు సమాధానం చెప్పలేక..అటు పోలీసుల ఒత్తిళ్లు భరించలేక సతమతమయ్యారు. ఏదో ఒరుగుతుంది అన్న దాన్ని ప్రభుత్వం పటాపంచలు చేసింది. రేవంత్‌రెడ్డి వన్‌మ్యాన్ షోతో స్టేడియానికి వచ్చిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి క ృష్ణా?రావు, అజారుద్దీన్ కనీసం మెస్సీని కలువకుండానే నిరాశగా వెనుదిరిగారు. మెస్సీతో కలిసి ఫొటో దిగేందుకు మంత్రులు ప్రయత్నించినా భద్రతా సిబ్బంది వారించడంతో అక్కడితోనే సంత ృప్తి పడ్డారు. చివరికి క్రీడా మంత్రి శ్రీహరికి మెస్సీతో కలిసే ఫొటో దిగే చాన్స్ లభించడం కొసమెరుపు.

# ప్రతి నెలా రూ.10 వేలు సిప్ లో పెట్టుబడి పెడితే మన చేతికి ఎన్ని లక్షలు వస్తాయి




కెనరా రోబెకో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పెట్టుబడిదారులకు , లంప్సమ్ పెట్టుబడులపై అద్భుతమైన రాబడిని అందించడం ద్వారా దీర్ఘకాలికంగా బలమైన సంపదను నిర్మించుకునే అవకాశాన్ని అందిస్తుంది. 20 సంవత్సరాలలో నెలవారీ రూ.10,000 రూ.1.36 కోట్లు, దాదాపు 15.23 శాతం వడ్డీ రేటు ఇస్తుంది. 15 సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే ఈ నెలవారీ రూ.10,000 విలువ దాదాపు రూ.73.63 లక్షలకు పెరిగి ఉండేది. ఈ కాలంలో పెట్టుబడిదారులు దాదాపు 17.04 శాతం వడ్డీ పొందారు. ఇంతలో గత 10 సంవత్సరాలలో చేసిన విలువ రూ.33.41 లక్షలకు చేరుకుంది, మెరుగైన రాబడి, దాదాపు వడ్డీ 19.46 శాతం. పెట్టుబడి కాలం పెరిగేకొద్దీ కాంపౌండింగ్ ప్రభావం బలంగా మారుతుందని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి. ఈ ఫండ్ లోనే కాకుండా లంప్సమ్ ఇన్వెస్ట్‌మెంట్లలో కూడా మంచి పనితీరును కనబరిచింది. ఫండ్ ప్రారంభించిన సమయంలో ఒక పెట్టుబడిదారుడు రూ.10,000 లంప్సమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేసి ఉంటే, నవంబర్ 28, 2025 నాటికి దాని విలువ రూ.1,61,310కి పెరిగి ఉండేది. ఫండ్ బెంచ్‌మార్క్‌లో అదే పెట్టుబడి రూ.1,24,925 మాత్రమే ఇచ్చింది, ఇది ఫండ్ దీర్ఘకాలంలో మెరుగైన పనితీరును కనబరిచిందని సూచిస్తుంది. ఫండ్ ప్రధాన బెంచ్‌మార్క్ %దీూజు% ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ , దీనితో దాని పనితీరును పోల్చారు.

# హోమ్ లోన్ తీసుకోవాలి అనుకుంటున్నవారికి పండగే




దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వ్ బ్యాంక్ పాలసీ రేటు తగ్గింపు తర్వాత తన వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది, దీని వలన ప్రస్తుత, కొత్త రుణగ్రహీతలకు రుణాలు చౌకగా మారాయి. ఈ తాజా రేటు తగ్గింపుతో బాహ్య బెంచ్‌మార్క్ లింక్డ్ వడ్డీ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గి 7.90 శాతానికి చేరుకుంటుంది. సవరించిన రేట్లు డిసెంబర్ 15, 2025 నుండి అమలులోకి వస్తాయని %ాదీ×% ఒక ప్రకటనలో తెలిపింది. వ ృద్ధికి మద్దతుగా ఈ సంవత్సరం నాలుగోసారి రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని గత వారం తీసుకున్న నిర?యం తరువాత ఈ వడ్డీ రేటు తగ్గింపు జరిగిందిబ్యాంక్ అన్ని కాలపరిమితులపై %వీజూ=%ను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ మార్పుతో ఒక సంవత్సరం మెచ్యూరిటీలకు %వీజూ=% ప్రస్తుత 8.75 శాతం నుండి 8.70 శాతానికి తగ్గుతుంది. డిసెంబర్ 15 నుండి అమలులోకి వచ్చేలా బేస్ రేటు/%ద్రూ=% ను ప్రస్తుతమున్న 10 శాతం నుండి 9.90 శాతానికి తగ్గించినట్లు బ్యాంక్ ప్రకటించింది. డిసెంబర్ 15 నుండి అమలులోకి వచ్చే కనిష్ట మెచ్యూరిటీ వ్యవధి 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్‌లకు బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.40 శాతానికి తగ్గించింది. అయితే డిపాజిట్ సేకరణపై ఒత్తిడిని సూచిస్తూ, ఇతర మెచ్యూరిటీ పథకాలపై బ్యాంక్ వడ్డీ రేట్లను మార్చలేదు. 444 రోజుల ప్రత్యేక పథకం అయిన అమ ృత్ వర్షితి వడ్డీ రేటు డిసెంబర్ 15 నుండి 6.60 శాతం నుండి 6.45 శాతానికి సవరించబడింది. కూడా. మరో ప్రభుత్వ రంగ బ్యాంకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ) కూడా డిసెంబర్ 15, 2025 నుండి తన రుణ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. బ్యాంక్ తన ముఖ్యంగా రెపో-లింక్డ్ లెండింగ్ రేటు () -ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది, ఇది 8.35 శాతం నుండి 8.10 శాతానికి తగ్గింది. రెపో రేటు తగ్గింపు పూర్తి ప్రయోజనాన్ని కస్టమర్లకు అందజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అదనంగా, మూడు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు అన్ని కాలపరిమితి గల 5 బేసిస్ పాయింట్ల తగ్గింపును బ్యాంక్ ఆమోదించింది.


# బంగారం వర్సెస్ స్టాక్ మార్కెట్ 2026లో ఏది అధిక లాభాలు తెచ్చిపెడుతుంది





ఈ ఏడాది ముగిసేలోపు స్టాక్ మార్కెట్ గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటికీ, పెట్టుబడిదారులు ఆశించిన రాబడిని అందించలేదు. సుంకాల ప్రభావం, రూపాయి క్షీణత, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు స్టాక్ మార్కెట్లో గణనీయమైన హెచ్చుతగ్గులకు కారణమయ్యాయి. ఇంతలో బంగారం, వెండి ధరలు దశాబ్దాల నాటి రాబడిని విఛిన్నం చేశాయి. ఫ్యూచర్స్ మార్కెట్లో పెట్టుబడిదారులకు బంగారం ధరలు 71 శాతం రాబడిని అందించాయి. మరోవైపు వెండి 121 శాతం రాబడిని అందించింది. ఈ సంఖ్య సంవత్సరం చివరి నాటికి మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. 2026లో బంగారం, వెండి, స్టాక్ మార్కెట్లలో ఏది మెరుగైన రాబడిని ఇస్తుందనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. దేశంలోని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ కోటక్ సెక్యూరిటీస్ ఈ విషయంపై ఓ అంచనా వేసింది. స్టాక్ మార్కెట్. భారత స్టాక్ మార్కెట్ సెప్టెంబర్ 2024 గరిష్ట స్థాయి నుండి 17 శాతం పడిపోయింది, కానీ నిఫ్టీ 50 2025 చివరి నాటికి కొత్త ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. లార్జ్ క్యాప్ కంపెనీల షేర్లు అత్యధిక లాభాలను కనబరిచగా, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ కంపెనీలు వెనుకబడ్డాయి. ఆటోమొబైల్, బ్యాంక్, మెటల్ రంగాలు మంచి పనితీరును కనబరిచగా, ఐటీ, రంగాలు బలహీనంగా ఉన్నాయి. %ఖీ×% (ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్) అమ్మకాలు కొనసాగినప్పటికీ దేశీయ పెట్టుబడిదారులు మార్కెట్‌ను నిలబెట్టారు, ఇది భారత ఈక్విటీ మార్కెట్‌పై విశ్వాసాన్ని , ఇతర ప్రాథమిక మార్కెట్ కార్యకలాపాల బలంగా ఉన్నాయి, ఇది పెట్టుబ డిదారుల ఉత్సాహాన్ని, భారత మార్కెట్, స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తుం ది. నిఫ్టీ ఎలా ఉంటుంది? నిఫ్టీ ఆదాయ అంచనాలు మరింత బలపడ్డాయి. నిఫ్టీ లాభాలు %17.6 శాతం, 14.8 శాతం పెరుగుతాయని అంచనా. బేస్ కేస్: నిఫ్టీ డిసెంబర్ 2026 నాటికి 29,120కి చేరుకుంటుందని అంచనా. 28 అంచనా వేసిన రూ. 1,456 అని ఊహిస్తే, నిఫ్టీ నిష్పత్తి 20.0 అవుతుంది. బుల్ కేస్, బేర్ కేస్: నిఫ్టీ లక్ష్యం 32,032కి చేరుకోవచ్చు. ప్రతికూల సందరరేలో నిఫ్టీ 26,208కి చేరుకోవచ్చు. 2026కి హాట్ సెక్టార్లు: (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్), టెక్నాలజీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ. బంగారం.. 2025లో బంగారం మంచి లాభాలు అందించింది. ప్రపంచ అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకుల గణనీయమైన కొనుగోళ్ల కారణంగా 55 శాతం కంటే ఎక్కువ పెరిగి ఔన్సుకు 4,000 డాలర్లను అధిగమించింది. భారతదేశంలో దేశీయంగా ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు దాదాపు 71 శాతం పెరిగాయి, బలహీనపడుతున్న రూపాయి ప్రభావం కూడా ఇందులో ఉంది. ఈ సంవత్సరం వెండి బంగారం కంటే మెరుగ్గా పనిచేసింది, సురక్షితమైన స్వర్గధామ డిమాండ్, సరఫరా పరిమితులు, నిర్మాణాత్మక సమస్యల కారణంగా ఫ్యూచర్స్ మార్కెట్లో 121 శాతం పెరుగుదల కనిపించింది, అయినప్పటికీ పారిశ్రామిక పన్నుకు సంబంధించిన సవాళ్లు అలాగే ఉన్నాయి. సరఫరాలు కఠినతరం కావడం, భౌగోళిక రాజకీయ సంఘటనల ప్రభావం తగ్గడంతో ముడి చమురు ధరలు 19 శాతం తగ్గాయి, దీని ఫలితంగా 2026 నాటికి చమురు మార్కెట్ జాగ్రత్తగా ఉంటుందని అంచనా. విద్యుదీకరణ, సరఫరా పరిమితులు, నిర్మాణ బిగుతు నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా రాగి, అల్యూమినియం వంటి మూల లోహాలు బలంగా ఉన్నాయి, అయినప్పటికీ ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి.

# హీరో కాదు, 'బహుముఖ' నటుడు



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన పంథాలో దూసుకుపోతున్న నటుడు, నిర్మాత రానా దగ్గుబాటి. భారీ శరీరం, బేస్ వాయిస్‌తో మొదట్లో కేవలం యాక్షన్ హీరోగానే కనిపించినా, ఆ తర్వాత ఆయన ఎంచుకున్న పాత్రల్లోని వైవిధ్యం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. కేవలం నటనకే పరిమితం కాకుండా, ప్రొడక్షన్, వి.ఎఫ్.ఎక్స్ (), బిజినెస్ వంటి విభాగాల్లోనూ రానా తనదైన ముద్ర వేశారు. నేడు (డిసెంబర్ 14) రానా దగ్గుబాటి గారి పుట్టినరోజు సందర్భంగా, ఆయన బహుముఖ సినీ ప్రస్థానం గురించి తెలుసుకుందాం.హీరోగా మొదలై.రానా కెరీర్ కేవలం హీరో పాత్రలకే పరిమితం కాలేదు. ఆయన చేసిన ముఖ్యమైన ప్రయోగాలు ఎన్నో. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'లీడర్' (2010) సినిమాతో రానా హీరోగా తెలుగు తెరకు పరిచయమయ్యారు. హిందీలో చేసిన 'దమ్ మారో దమ్' (2011) సినిమాతో రానా బాలీవుడ్ ప్రేక్షకులకు చేరువయ్యారు. 'కృష్ణం వందే జగద్గురుమ్' (2012) సినిమా కమర్షియల్‌గా విజయం సాధించకపోయినా, రానాలోని నటుడిని కొత్త కోణంలో చూపించింది. దర్శకధీరుడు రాజమౌళి రూపొందించిన 'బాహుబలి' సిరీస్?లో 'భల్లాలదేవ' పాత్రతో రానా దేశవ్యాప్తంగా విలన్‌గా చరిత్ర సృష్టించారు. అద్భుతమైన అభినయం, పాత్ర పట్ల ఆయన చూపిన నిబద్ధత అందరి ప్రశంసలు అందుకుంప్రయోగాలే బలం.'బాహుబలి' తర్వాత రానా కేవలం భారీ బడ్జెట్ సినిమాలకే అతుక్కుపోకుండా, ప్రయోగాత్మక చిత్రాలను ఎంచుకున్నారు.'ఘాజీ' (2017).. నేవీ ఆఫీసర్‌గా నటించిన ఈ అండర్ వాటర్ యుద్ధ నేపథ్య సినిమా నటుడిగా రానాకు దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చిపెట్టింది. పూర్తి రాజకీయ నేపథ్యంలో రూపొందిన కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'నేనే రాజు నేనే మంత్రి' (2017) రానాలోని మాస్ యాంగిల్‌ను బయటకు తీసుకొచ్చింది. 'అరణ్య' (2021)లో పర్యావరణ పరిరక్షకుడిగా, ఏనుగుల కోసం పోరాడే వ్యక్తిగా రానా నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 'విరాటపర్వం' (2022) సినిమాలో నక్సలైట్ పాత్రలో సున్నితమైన కోణాన్ని చూపించి, నటుడిగా పరిణతిని నిరూపించుకున్నారు. రానా తన కెరీర్‌లో తెలుగుతో పాటు హిందీ, తమిళ సినిమాల్లో నటించి, పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు.నిర్మాతగా, వ్యాపారవేత్తగా.దగ్గుబాటి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రానా కేవలం నటనకే పరిమితం కాలేదు. కుటుంబ నిర్మాణ సంస్థ సురేశ్ ప్రొడక్షన్స్ లో కీలక పాత్ర పోషిస్తూనే, తన సొంత నిర్మాణ సంస్థలను కూడా ప్రారంభించారు. వి.ఎఫ్.ఎక్స్ , మీడియాలోనూ రానా రాణిస్తున్నారు. అంతేకాదు, విజువల్ ఎఫెక్ట్స్ పట్ల రానాకు మంచి పరిజ్ఞానం ఉంది. డిజిటల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో కొత్త టెక్నాలజీలను ప్రవేశపెట్టడంలోనూ రానా ముందుంటారు. సినిమాను కేవలం వినోదంగా కాకుండా, ఒక వ్యాపారంగా, టెక్నాలజీతో ముడిపడిన పరిశ్రమగా చూసే రానా దృష్టి ఎందరికో ఆదర్శం.'భల్లాలదేవ' వంటి పవర్ ఫుల్ పాత్ర అయినా, సున్నితమైన 'అరణ్య' పాత్ర అయినా.. రానా ప్రతి పాత్రకు వంద శాతం న్యాయం చేస్తారు. పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మల్టీ స్టార్ రానా దగ్గుబాటికి జన్మదిన శుభాకాంక్షలు!

# యూట్యూబ్‌ను షేక్ చేస్తోన్న దేఖ్ లేంగే సాలా సాంగ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే సర్ ప్రైజ్ వచ్చేసింది. ఇటీవలే ఓజీ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన దేఖ్ లేంగే సాలా సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. చాలా కాలం తర్వాత డ్యాన్స్ అదరగొట్టేశారు పవన్. డైరెక్టర్ హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పవన్ జోడీగా శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో వస్తున్న ఈ సినిమాపై మంచి హైప్ నెలకొంది.ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా శనివారం సాయంత్రం ఈ సినిమా నుంచి దేఖ్ లేంగే సాలా అనే పాటను రిలీజ్ చేసింది చిత్రయూనిట్. దేవి శ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ సాంగ్ నెక్స్ లెవల్లో ఉంది. అలాగే ఎంతో ఎనర్జిటిక్ గా ఉన్న ఈ పాటను సింగర్ విశాల్ డడ్లాని పాడగా.. భాస్కరభట్ల రాశారు.ఇందులో పవన్ కళ్యాణ్ డ్యాన్స్ స్టెప్పుల గురించి చెప్పక్కర్లేదు. చాలా కాలం తర్వాత వింటేజ్ పవన్ ను గుర్తుచేశారు. చిన్న చిన్న స్టెప్స్ అయినా.. ఎప్పటిలాగే తన స్వాగ్ తో అదరగొట్టేశారు. పవన్ పక్కన శ్రీలీల తన డ్యాన్స్ తో మ్యాజిక్ చేసింది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ పాటకు 16%ఎ% వ్యూస్ వచ్చాయి. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# అందంగా లేదని తిట్టారు ఇప్పుడు గుండెల్లో గుడి కట్టారు



సాధారణంగా, నటులు, నటీమణులు సినిమాల్లో వివిధ భాషలలో నటిస్తారు . నటులు ఇతర భాషల దర్శకులతో కూడా సినిమాల్లో పనిచేస్తున్నారు. చాలా మంది నటులు తమ తండ్రి లేదా బంధువుల ప్రభావంతో హీరోగా లేదా హీరోయిన్‌గా సినిమాల్లోకి అడుగుపెట్టారు.. సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం ఓ హీరోయిన్ చిన్ననాటి ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన పేర్కొన్న అమ్మాయి ఎవరో మీకు తెలుసా? ఆమె ఒక ప్రముఖ తమిళ నటుడు పెద్ద కుమార్తె. ఆమె తన తండ్రి ద్వారా సినిమాకి పరిచయం అయ్యింది . తర్వాత స్టార్డమ్ అందుకుంది.ఆమె తన తండ్రి సినిమాలో బాలనటిగా కూడా నటించింది. హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయమైన ఆమె తరువాత తెలుగు, తమిళం, హిందీ భాషలలో నటించింది. తమిళ సినిమా కంటే తెలుగులో ఎక్కువ మంది అభిమానులు ఉన్నారు. ఆ చిన్న అమ్మాయి మరెవరో కాదు, ప్రపంచ హీరో కమల్ హాసన్ కుమార్తె శ్రుతి హాసన్.2000 సంవత్సరంలో విడుదలైన 'హే రామ్' చిత్రం ద్వారా నటి శ్రుతి హాసన్ బాలనటిగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో ఆమె తన తండ్రి కమల్ హాసన్ తో కలిసి నటించింది. ఆమె తొలి చిత్రం 'సరోజ', కానీ కొన్ని కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుండి తప్పుకుంది. ఆ తర్వాత 2008లో విడుదలైన 'లక్' అనే హిందీ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించింది. ఈ చిత్రం తర్వాత ఆమెకు అనేక చిత్రాల్లో నటించే అవకాశం లభించింది. హిందీ తర్వాత, ఆమె తెలుగులో కూడా క్రేజ్ సొంతం చేసుకుంది.తెలుగు, హిందీ, తమిళం భాషలలో అలరించిన ఆమె.. మంచి సింగర్ కూడా. ఇప్పుడు సినిమాలు తగ్గించిన శ్రుతిహాసన్.. చివరిగా తమిళ చిత్రం కూలీలో రజనీకాంత్ కుమార్తె పాత్రను పోషించింది. తెలుగులో ప్రభాస్ నటిస్తున్న సలార్ 2లో కూడా ఆమె హీరోయిన్‌గా నటించనుంది.

# సింపుల్ లుక్‌లో అందంగా శ్రీముఖి



అందాల ముద్దుగుమ్మ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా ట్రెండీ లుక్‌లో సిపుల్‌గా దర్శనం ఇచ్చి, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ బ్యూటీ తాజాగా తన క్యూట్ ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజమాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ 1993 మే 10 తెలంగాణలోని నిజమాబాద్ జిల్లాలో జన్మించింది. ఈ బ్యూటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది.ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చి, తన మాటతీరు, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఇక ఈ అమ్మడుకు సినిమాలు అంటే అమితమైన ఇష్టం. దీంతో పటాస్ కామెడీ షోతో బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చి, తన మాటతీరు, అందంతో ప్రతి దీంతో పటాస్ కామెడఒక్కరినీ ఆకట్టుకుంది. తర్వాత సూపర్ సింగర్ 9లో యాంకరింగ్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ.యాంకరింగ్ లోనే కాకుండా పలు సినిమాల్లో నటిస్తూ నటిగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. మొదట త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ సోదరి రాజీ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిచింది ఈ ముద్దుగుమ్మ.ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ముఖ్యంగా ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత చాలా సినిమాల్లో నటించి తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇలా ఓ వైపు సినిమాలు, మరో వైపు షోలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్నీ పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఇటీవల బిగ్ బాస్ అగ్నీ పరీక్షలో యాంకరింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# సుమన్ శెట్టి ప్రభంజనం బిగ్‌బాస్ హిస్టరీలోనే హయ్యెస్ట్ రెమ్యూనరేషన్



బిగ్ బాస్ సీజన్ 9..చివరి దశకు చేరుకుంది. వచ్చే వారం గ్రాండ్ ఫినాలే జరగనుంది. హౌస్ లో ఆరుగురు కంటెస్టెంట్స్ ఉండడంతో ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉండనున్నట్లు అనౌన్స్ చేశారు హోస్ట్ నాగ్. దీంతో శనివారం సుమన్ శెట్టి ఎలిమినేటర్ అయ్యాడు. అయితే ఈసారి హౌస్ లో ఎలాంటి నెగిటివిటీ లేకుండా.. ఎవరితో ఒక మాట పడకుండా దాదాపు 14 వారాలు హౌస్ లో ఉన్నాడు సుమన్ శెట్టి. శనివారం నాటి ఎపిసోడ్ లో సుమన్ శెట్టి ఎలిమినేషన్ తర్వాత భరణి ఎమోషనల్ అయ్యాడు. బయటకు రాగానే మనిద్దరం కలిసి వర్క్ చేస్తున్నాం కలిసి షూటింగ్ చేస్తున్నాం అంటూ భావోద్వాగానికి గురయ్యాడు భరణి. ఆ తర్వాత సుమన్ శెట్టి ప్రభంజనం అంటూ భారీ ఎలివేషన్ ఇచ్చాడు ఇమ్మాన్యుయేల్.చివరకు అధ్యక్షా వెళ్లొస్తా అంటూ తన పాపులర్ డైలాగ్ చెప్పి బయటకు వచ్చేశాడు. వెళ్తూ వెళ్తూ మా భరణి అన్నను జాగ్రత్తగా చూసుకోండి అంటూ హౌస్మేట్స్ కు రిక్వెస్ట్ చేశారు. అనంతరం స్టేజ్ మీదకు వెళ్లిన తర్వాత.. ఫైనల్ వీక్ ముందు ఎలిమినేటర్ అయ్యావ్ కదా.. ఎలా ఉంది నాగ్ అడగ్గా.. హ్యాపీగానే ఉంది సార్.. ఒక్కవారం ఉంటే టాప్ 5కి వెళ్లేవాడ్ని అని అన్నాడు. ఆ త్రవాత సుమన్ శెట్టి ప్రభంజనం.. జర్నీ వీడియో చూద్దాం అంటూ ఎలివేషన్ ఇచ్చారు నాగ్. ఆ తర్వాత హౌస్ లోకి రావడం నుంచి చివరి వారం వరకు సుమన్ శెట్టి ఆట, తీరు ప్రవర్తన.. ఎమోషన్స్ చూపించారు. అనంతరం నాగ్ సైతం సుమన్ శెట్టి బ్యూటిఫుల్ జర్నీ అంటూ ప్రశంసించారు. ఇక హౌస్ లో బొగ్గు ఎవరు.. ? బంగారం ఎవరు ? అని నాగ్ అడగ్గా.. బొగ్గు ఎవరు లేరని.. అందరూ బంగారాలనే అని మరోసారి తన మంచితనం బయటపెట్టాడు.ఇదెలా ఉంటే.. బిగ్ బాస్ చరిత్రలోనే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెలబ్రెటీ లిస్ట్ లో చేరిపోయారు సుమన్ శెట్టి. ఆయనకు రోజుకు రూ.45 వేల రెమ్యునరేషన్.. అంటే 14 వారాలకు గానూ 44 లక్షలు అందుకున్నట్లు సమాచారం. అదే నిజమైతే.. ఇప్పటివరకు బిగ్ బాస్ చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెకండ్ సెలబ్రెటీ సుమన్ శెట్టి. ఇక ఆదివారం ఎలిసోడ్ లో భరణి ఎలిమినేటర్ అయ్యాడని టాక్.ఇదెలా ఉంటే.. బిగ్ బాస్ చరిత్రలోనే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెలబ్రెటీ లిస్ట్ లో చేరిపోయారు సుమన్ శెట్టి. ఆయనకు రోజుకు రూ.45 వేల రెమ్యునరేషన్.. అంటే 14 వారాలకు గానూ 44 లక్షలు అందుకున్నట్లు సమాచారం. అదే నిజమైతే.. ఇప్పటివరకు బిగ్ చరిత్రలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న సెకండ్ సెలబ్రెటీ సుమన్ శెట్టి. ఇక ఆదివారం ఎలిసోడ్ లో భరణి ఎలిమినేటర్ అయ్యాడని టాక్.

# ఎమోషనల్ వీడియో షేర్ చేసిన కీర్తి సురేష్



సాధారణంగా స్టార్ హీరోయిన్‌ల పెళ్లి గురించి ఎన్నో వార్తలు వస్తుంటాయి.. అందులో కొన్ని నిజం కాగా, మరికొన్ని పుకార్లుగా మిగిలిపోతుంటాయి. 'మహానటి'గా సినీ ప్రేక్షకుల హృదయాలను దోచేసిన హీరోయిన్? కీర్తి సురేష్ విషయంలో కూడా గతంలో ఎన్నో పెళ్లి వార్తలు వచ్చాయి. కానీ, గత ఏడాది ఆమె తన చిన్ననాటి స్నేహితుడు ఆంథోనీని ప్రేమించి పెళ్లి చేసుకుంది. చాలా ఏళ్ల పాటు ఈ విషయంపై సస్పెన్స్ మెయింటైన్ చేసిన కీర్తి, చివరికి తన అభిమానులకు ఊహించని శుభవార్త అందించింది.పెళ్లి జ్ఞాపకాలు, చిలిపి పనుల వీడియో వైరల్!తాజాగా, ఈ జంట తమ మొదటి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ తన అభిమానులతో ఒక ప్రత్యేకమైన వీడియోను పంచుకుంది. తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కీర్తి సురేష్ విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో కీర్తి సురేష్ తన పెళ్లి నాటి మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది.పెళ్లి వేడుకకు సంబచిన అందమైన, అరుదైన ఫొటోలను, వీడియో క్లిప్పింగ్‌లను ఇందులో పొందుపరిచింది. తన భర్త ఆంథోనీతో గడిపిన కొన్ని చిలిపి పనులను, సరదా క్షణాలను కూడా ఆమె ఈ వీడియో ద్వారా గుర్తు చేసుకుంది. వీరిద్దరి మధ్య ఉన్న బలమైన ప్రేమ బంధాన్ని, చనువును ఈ వీడియో స్పష్టంగా చూపించింది.ఈ స్పెషల్ వీడియో చూసిన కీర్తి సురేష్ అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఆమెకు, ఆంథోనీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వెండితెరపై ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన కీర్తి సురేష్, నిజ జీవితంలో తన ప్రేమను, అనుబంధాన్ని ఇంత అందంగా పంచుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. సినీ కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితంలోనూ కీర్తి సంతోషంగా ఉండాలని ఆమె ఫ్యాన్స్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ప్రస్తుతం కీర్తి దక్షిణాదితోపాటు బాలీవుడ్?లోనూ రాణిస్తోంది. ఇటీవలే 'రివాల్వర్? రీటా' సినిమాతో ప్రేక్షకులను పలకరించింది.